# విషయసూచిక

## ఈ సంచికలో...



**పబ్లిసిటీ ఫ్రాడ్**

ఎమ్బీయస్ ప్రసాద్

**54**



**శీతాకాలంలో చిన్నపిల్లల జాగ్రత్తలు**

ముచ్చర్ల రజనీశకుంతల **63**

వచ్చేవారం:

**1998 తిథుల కాలెండర్**(పుల్-అవుట్)

ముఖ-చిత్రం:
సిమ్రాన్
ఫోటో: టి.ఎస్.ఆర్. రెడ్డి

పుల్-అవుట్ కవర్:
నవీన్, రోజా

## సీరియల్స్



* కొండమలుపులో కురిసిన మేఘం - రుక్మిణి... 8 (కొత్తసీరియల్ ప్రారంభం)
* ఎర్రసీత - గొల్లపూడి మారుతీరావు... 18
* మీరాజ్యం మీరేలండి - 'స్వామి'... 24
* మంచుతెరలు మల్లాదిచంద్రశేఖర్...50


## కథలు:


* జాగృతి - కూర్మాన వెంకటసుబ్బారావు... 14
* ఒక వికృతిలోంచి (కథాప్రభ)- కాశీభట్ల వేణుగోపాల్... 44
* తప్పు - రెంటాల శ్రీవెంకటేశ్వరరావు...56
* ఒయాసిస్సు - యం. ఉమామహేశ్వరరావు...60


## శీర్షికలు:


- శృంగారవీథి 4 • ఈవారం ముచ్చట్లు 6
- వారఫలాలు 12 • జవాబులు 16
- ప్రతికూలపవనాలు 17 • గడి-నుడి 23
- నాసాధన 28 • క్రీడావినోదం 29 • సురుచి 32
- సినిమాసంచారం 33 • సెక్సాలజీ 41
- బహుదూరపు బాటసారి-నండూరి 42
- డాక్టర్ డాక్టర్ 49 • కవిత 59
- మహాభారతం (బొమ్మలసీరియల్) 64 • శ్రీఛానెల్ 66
- వీళ్లేమంటారు? 68 • కలంకన్ను 70 • తరంగిణి 72

# అభిప్రాయ సరళి

**జె.శ్రీనివాస రావు, శ్రీకాకుళం**

• 'నీకూనాకూ నడుమ' కథలోలా, చాలామంది జీవితాల్లో ఇలాంటి ఆత్మ బంధువులు ఉంటారు. శృంగారవీథి కథలు పుస్తకంమధ్యలోగాని , చివరనగాని ప్రచురించండి. కుటుంబం అంతా కలిసి చదివే పత్రిక కాబట్టి బొమ్మలవిషయంలో జాగ్రత్త అవసరం.

**కె.బి. కృష్ణ, కాకినాడ**

'కంబైండ్ స్టడీ' కథ నేటి టి.వి. పిచ్చికి చాలా దగ్గరగా, సహజంగా ఉంది. కేబుల్ కనక్షన్స్, యువతను ఎంతదారుణంగా ప్రభావితం చేస్తున్నాయో చాలా బాగా రాశారు.

**మాదంశెట్టి రామకృష్ణ, బళ్లారి**

'ఇదే తీరు' కథలో చాలా చక్కగా ఆఫీసుల తీరును, అక్కడ ప్రతి స్థాయిలోనివారు కోపాన్ని అదుపుచేసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు.

**కలువకొలను సదానంద, పాకాల**

'ఊరిచివరికోరిక' కథ శుభ్రంగా, అందంగా ఉంది. సహజవాంఛకు, మానసిక మాలిన్యానికీ కల భేదాన్ని సున్నితంగా చూపిన కథ. రచనా సంవిధానం నాకు బాగా నచ్చింది.

**'యల్లాప్రగడ', విశాఖపట్నం**

శ్రీచానల్‌లోని 'బేడమ్మ' కథ ఒక కళాఖండం. సత్యం శంకరమంచిగారి 'అమరావతి కథల్లో' ఒక కథ ఊడిపడిందా అన్నట్టుంది.

**ఎకు మూర్తి, భరత్‌పూర్- ఒరిస్సా**

స్వామిగారి సీరియల్ వస్తోందంటే ఎంతో ఉత్సాహంగా ఎదురుచూశాం. కానీ రోజా రాజకీయనాయకుల పుణ్యాన కులాలగొడవలతో విసుగెత్తిపోతుంటే, తిరిగి అదే కథాంశంతో వస్తున్న ఈ సీరియల్ నిరుత్సాహపరిచింది. అగ్రవర్ణాలపైని విమర్శలు రెండు వర్గాలనూ రెచ్చగొట్టేలా ఉన్నాయి. ప్రస్తుతం ఇలాంటి సంఘటనలు జరగడంలేదు. ఎప్పటి విషయాలనో, ఇలా కథగా రాయడం అనవసరం.

**ఎ. వెంకటరత్నం, నగరి**

'ఆనందం-పరమానందం' సీరియల్ చాలా బాగున్నది. ఆయా పాత్రల్లో మనకున్న సినీ నటులు వరసగా కనిపించేస్తున్నారు. డైరక్టరు జంధ్యాలగారు.

**మడపెల్లి సదానందం**, హనుమకొండ; **అరుణ, రమణి**, ముంగండ;

నవతరం పత్రికగా, ప్రభ బాగుంటున్నది. కానీ బొమ్మల విషయంలో కాస్త శ్రద్ధ తీసుకోండి. కుండెడు పాలల్లో ఉప్పుకల్లులా కథలకు, సీరియల్స్‌కు వేస్తున్న బొమ్మలు, ఏ అసభ్యశృంగారపత్రికలకూ తీసిపోనివిధంగా ఉంటున్నాయి. అందరూ కలిసి చదువుకోవాల్సిన పత్రిక కదా ఇది!

**పి.వెంకటశివరామయ్య, బండి ఆత్మకూరు**

'ఊరి చివరి కోరిక' కథ బాగున్నది. అంతరిక్షంలో కల్పనా చావ్లా', 'జనంలోకి దూసుకుపోయిన యాంకర్' వ్యాసాలు గొప్పగా ఉన్నాయి. ఈమధ్య ప్రభ బాగుంటున్నది.

**మాచర్ల కనకదుర్గా మల్లికార్జున్, హనుమాన్‌పేట**

యువగాయకులను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో, 'సినీగీతవిభావరి'ని నిర్వహించి వారి ప్రతిభకు, ప్రభ పట్టంగట్టడం హర్షదాయకం. యాంకరింగ్ అంటే తెలియని మాకు, చాలా అందంగా యాంకరింగ్ గురించి తెలియచేశారు - 'జనంలోకి దూసుకుపోయిన యాంకర్' వ్యాసంతో.

**ఎన్ శ్రీనివాసులునాయుడు, మదనపల్లె**

బాలూగారి 'ముత్యాల సరాలు' అనుభూతి సరాగాలై, మమ్మల్ని అలరిస్తున్నాయి. మేమే స్వయంగా ఆయనతో అనుభవాలను పంచుకున్నట్టుంది.

**మిమిక్రీ శ్రీనివాస్**, వరంగల్; **పోతుల నర్సింహారెడ్డి**, రాంనగర్

కొత్తగా ప్రవేశపెట్టిన 'శృంగారవీథి, సెక్సూచి' శీర్షికల్లో సెక్సూచి చాలా బాగున్నది. శృంగారవీథి ప్రభకు మచ్చ. కనీసం, బొమ్మల విషయంలో మోతదు మించకుండా చూడండి.

**వి.ఎ.కె. రంగారావు, చెన్నై**

బాలసుబ్రహ్మణ్యం జీవితకథలో తప్పు దొర్లితే చాలు చెప్పగలడు. అది యిటీవలే జరిగిన చరిత్ర కనక పాఠకులూ చెప్పగలరు (చెప్పారు, రచయిత దిద్దుకున్నారు, సంపాదకులు వేశారుకూడా). ఆనాటి చిత్రాలగురించి ఇలా ఇన్ని తప్పులు చూపగలిగేశక్తి పాఠకులకుండదు. ఉన్నా వారాశ్రమ తీసుకోరు. తీసుకొన్నా వారి అభిప్రాయాలు ప్రచురించరని వారి నమ్మకం. ఇక సమీక్షకులా? కృష్ణ! కృష్ణ!!

నా పరుషత్వం వలన బాధపడిపోయిన సున్నితమనస్కులు కొన్నేళ్లక్రితం వారంవారం ఒక వారపత్రిక అన్ని తప్పులు వేస్తూ, చిత్రచరిత్రను విచిత్రవధ చేస్తుండగా ఏం చేశారు? అది పుస్తకరూపంలో వచ్చి, దానికి ఆంధ్రప్రభుత్వం బహుమతినిస్తే ఏంచేయగలిగారు? ఇటువంటి బృహత్తప్పులు నిజంగా మన చిత్రచరిత్రను బూడిదపాలు చేయడమే కాక (పుస్తకంలో వచ్చింది నిజం కాకపోతుందా అని ఒక రచయిత దానిని తిరిగి తోడగా, ఈ బహుమతినందిన పుస్తకంలో కొంత బూజుని మరో పత్రిక తిరిగి ప్రచురించింది) మన బుద్ధీ, త్రికరణశుద్ధీ ఎంతటివో తెలియజేస్తాయి.

బృహన్నలా లలితె సింగెకు (శ్రీ వాడాలో, శ్రీమతో లేక.. తెలియలేదు; మన్నించాలి) నా అనుమతీ, షరతు మొదట నేనీ ప్రభుత్వబహుమతినందిన పుస్తకం గురించి వేర్వేరు భాషల్లో వ్రాసింది సింహళంలోనికి తర్జుమా చేసి ఆ తరువాతే దీనిమీద పడవచ్చు. నేనీ మనుష్యులను ద్వేషించను. వారు చేసిన బాధ్యతారహితమైన ఈ పనిని తూర్పారబడతాను. భాషను స్పష్టంగా ఉపయోగించలేనివారి చేతకానితనాన్ని(కుటుంబం గురించీ 'కుటుంబనియంత్రణ గురించీ' ఒకటేనా? సినమాహాళ్లూ, రికార్డింగ్ థియేటర్లూ ఒకటేనా!) ఎద్దేవా చేస్తాను. చదవకుండా సంపాదకత్వం వహించినవారిని నేను చూపిన దోషాలను కాదనగలరా అని సవాలు చేస్తాను. ఎన్ని విధాల, ఎన్ని చోట్ల, వీలయినన్నిమార్లు వీరందరూ ఎంతటి నిర్లక్ష్య కుక్షులో ప్రపంచానికి చాటిచెప్పుతాను. లేనివారి గురించి, తమ గురించి తప్పులను ఖండించలేనివారి గురించి, నేను ఋణపడివున్నవారి గురించి ఇలారాస్తే ఊరుకోవడానికి నేను మానూమాకునూ గాను. సంయమనం చూపడానికి మహాత్ముడినో, మల్లాది రామకృష్ణశాస్త్రినో కాను. మాములు మనిషిని. ఇది నా ఆక్రోశం. ఆవేదన. నిర్భయంగా త్రికరణశుద్ధితో నేను ఝళిపించే సత్యాగ్రహపుఖడ్గం!


ఆంధ్ర ప్రభ సచిత్ర వారపత్రిక
చందా వివరాలు

| వ్యవధి | భారతదేశంలో పోస్టులో రు. పై | అన్నివిదేశాలకు(ఎయిర్ సర్-ఛార్జితో సహా) ఇండియన్ కరెన్సీలోకూడా విదేశ చందాలు అంగీకరించబడును. (అమెరికన్ డాలర్లలో) |
|---|---|---|
| మూడు నెలలకు | 60-00 | - |
| ఆరు నెలలకు | 117-00 | 27-00 |
| సంవత్సరానికి | 230-00 | 50-00 |

చందాదారులు క్రాస్ చేసిన చెక్కులు, డ్రాఫ్టులు "ఎక్స్‌ప్రెస్ పబ్లికేషన్స్ (మదురై) లిమిటెడ్" పేరున పంపవలెను.